జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 | సంపుటి : 1 | సంచిక : 38 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కాంగ్రెస్, భారాసలది
# మూటల ఒప్పందం



- భాజపాను ఆశీర్వదించండి.. రాష్ట్రానికి రూ.500 కోట్లు తెస్తా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉంది
- రేవంత్‌రెడ్డి.. మీరు కేసీఆర్ పంపే మూటలతోనే దిల్లీకి మూటలు పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా?

హుజూరాబాద్

మున్సిపల్ ఎన్నికల్లో భాజపాను గెలిపిస్తే రాష్ట్రానికి రూ.500 కోట్లు తెస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్, జమ్మికుంటలలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ బొమ్మకల్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజానీకంపై పన్నుల భారం పెంచుతారని, రోడ్డుపై నడిస్తే పన్ను వేసే పరిస్థితి వస్తుందని ఆక్షేపించారు. "కాంగ్రెస్, భారాస లది మూటల ఒప్పందం. అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉంది. రేవంత్‌రెడ్డి.. మీరు కేసీఆర్ పంపే మూటలతోనే దిల్లీకి మూటలు పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? ఆ కుటుంబాన్ని అరెస్ట్ - మిగతా 2లో



## అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన

- పీయూష్ గోయల్
- రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన
- ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని వెల్లడి
- మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందన్న పీయూష్ గోయల్

5



## కాంగ్రెస్‌కు ఓటేస్తే మరోసారి
# మోసపోయినట్లే..

### రెండేళ్లలో ఒక్క హామీని కూడా రేవంత్ నెరవేర్చలేదు
### చిన్న జిల్లాలనుఎత్తివేసేందుకు ప్రభుత్వం కుట్ర
### సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో కేటీఆర్

సిరిసిల్ల

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే మరోసారి మోసపోయినట్లేనని, ఆరు గ్యారంటీల పేరిట 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి రెండేళ్లలో ఒక్క హామీని నెరవేర్చలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతుబంధు వేస్తానని సీఎం చెబుతున్నారని, కానీ ఇప్పటికి ఎన్ని పంట కాలాలు గడిచాయి? ఎన్నిసార్లు రైతుబంధు వేశారో చెప్పాలని అన్నారు. రైతుబంధు డబ్బులు వారి ఖాతాల్లో వేయడానికి మున్సిపల్ ఎన్నికలు ఎలా అడ్డు వస్తున్నాయని ప్రశ్నించారు. ఎన్నికలు అయిపోయేంత వరకుఆశ చూపించి, మరోసారి మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి ఈ మాట చెబుతున్నారని ఆరోపించారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వ హించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు.. 'ముఖ్యమంత్రికి చేతిలో అధికారం, అవకాశం ఉన్న ప్పుడు - మిగతా 2లో



## బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు

- అసెంబ్లీలో మమతా బెనర్జీ కీలక ప్రకటన
- సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- బీఎస్ఎఫ్ అధికార పరిధి నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

5

## బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య
# చీకటి ఒప్పందం



- చొప్పదండి సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మామూళ్లు వసూలు చేసి గులాబీ నేతలను బీజేపీ కాపాడుతోంది
- రూ.లక్షల కోట్లు దోచుకున్నా కేసులు నమోదు చేయడం లేదు
- మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో 8 స్థానాల్లో బీజేపీని బీఆర్ఎస్ గెలిపించింది
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపిస్తామని స్పష్టీకరణ



కరీంనగర్

'బీజేపీ బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం. రెండింటి మధ్య చీకటి ఒప్పందం ఉంది. బీఆర్ఎస్ నేతల నుంచి ప్రొటెక్షన్ మనీ పేరిట మామూళ్లు వసూలు చేసి.. రూ.లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై బీజేపీ ఎలాంటి కేసులు నమోదు చేయడం లేదు..'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్‌లో 'ప్రజాపాలన ప్రగతిబాట'బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత రామడుగు మండలంలో అడ్వాన్స్ ట్రెయినింగ్ సెంటర్ (ఏటీసీ), గంగాధరలో డిగ్రీ కాలేజీ, రామడుగు దత్తోజీపేటలో సోలార్ ప్లాంట్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సభలో ప్రసంగించారు. '2014లో మోదీ పాలమూరుకు వచ్చినప్పుడు పాలమూరు రంగారెడ్డి పథకానికి జాతీయ హోదా ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదు. కాళేశ్వరం, మెట్రో, మూసీ, రీజినల్ రింగ్‌రోడ్డు అనుమతులు వేటికీ మోక్షం లేదు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవ దానం తరహాలో ఓట్లు దానం చేసి 8 స్థానాల్లో బీజేపీని గెలిపించింది. కాళేశ్వరం కేసీఆర్‌కు ఏటీఎం కార్డు అయిందన్న - మిగతా 2లో



## బొగ్గు గనిలో పేలుడు.. 10 మంది మృత్యువాత

- మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు
- ఘటనలో 10 మంది కార్మికులు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో ఎక్కువ మంది అస్సాం వాసులుగా అనుమానం


# రాష్ట్రపతిని కించపర్చారు



- ఎన్నికల్లో వరుస పరాజయాలను జీర్ణించుకోలేకపోతున్నారు
- పేద బిడ్డ ఉన్నతస్థాయికి చేరుకోవడం సహించలేకపోతున్నారు
- లోక్‌సభలో చర్చకు అడ్డంకులు సృష్టించడం బాధాకరం
- నిరుపేద గిరిజన మహిళను, రాజ్యాంగాన్ని అవమానించారు
- సిక్కులను దూషించడం దారుణం
- నేడు డీల్స్ గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నారు
- ప్రజా సంక్షేమం మరిచి సొంత జేబులు నింపుకున్నారు
- నన్ను సమాధి చేయడం మీ తరంకాదు
- రాజ్యసభలో ప్రతిపక్షంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

5

## కుట్రతోనే ప్రధాని సీటును కాంగ్రెస్ ఎంపీలు చుట్టుముట్టారు



- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
- భద్రత దృష్ట్యా సభకు రావద్దని ప్రధానికి సలహా ఇచ్చా
- ప్రతిపక్షాలకు చెందిన మహిళా ఎంపీలు ప్రధాని సీటు ముందు నిల్చొని నిరసన తెలిపారు
- 'కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి ఊహించని సంఘటనకు పాల్పడవచ్చని నాకు విశ్వసనీయ సమాచారం అందింది

# బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య చీకటి ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

మోదీ, అమిత్‌షాలు ఆ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కేంద్రానికి నివేదిక పంపినా పట్టించుకోరు.. కేసీఆర్, హరీశ్‌లను అరెస్టు చేయరు.. సీబీఐ విచారణ ముందుకు సాగదు.

ఫార్ములా ఈ రేసులో అక్రమాలపై కేటీఆర్‌ను అరెస్టు చేయరు. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా జీతం తీసుకుంటున్నాడు. కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్‌లు పిల్లి శాపనార్థాలు పెడుతూ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు. సంతోష్ రావు మిడ్‌మానేరులో భూములు, ఇసుక, కంకర, గాలి, నీరు దేన్నీ వదలకుండా దోచుకున్నాడు..'అని రేవంత్‌రెడ్డి ఆరోపించారు

**పాల పిట్టల్లా ఆడపడుచులు**

'2004లో ఇదే కరీంనగర్ గడ్డ మీద సోనియాగాంధీ తెలంగాణ ఇస్తామని మాటిచ్చారు. ఏపీ, కేంద్రంలో అధికారం కోల్పోయినా ఇచ్చి న మాటకు కట్టుబడి 60 ఏళ్ల తెలంగాణ ప్రజాకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియాది. ప్రజలు కేసీఆర్‌కు పదేళ్లు అధికారమిస్తే.. ఆస్తులు, కాంట్రాక్టులు, టీవీలు, పేపర్లు, ఫామ్‌హౌస్‌లు కూడబెట్టారు. 2004 నుంచి 2014 వరకు మేము తెలంగాణలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తే.. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదు.

రైతు కష్టాలు చూసి చలించి ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదే. అసలు ఉచిత కరెంటు అంటేనే కాంగ్రెస్ పేటెంట్. రాజీవ్ ఆరోగ్యశ్రీ లాంటి ప్రతిష్టాత్మక పథకాలు తెచ్చింది కాంగ్రెస్. ఇప్పుడు సన్న బియ్యం, రైతు రుణమాఫీ, రైతుబీమా, రైతు భరోసా, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం తదితర పథకాలు అమలు చేస్తోంది. గతంలో బతుకమ్మ చీరల్లో కుంభకోణాలకు పాల్పడ్డారు. వాటిని ఎవరూ కట్టుకోలేదు. మేం ఇచ్చిన ఇందిరమ్మచీరలు కట్టుకుని నా ఆడపడుచులుపాల పిట్టల్లా కనిపిస్తున్నారు..'అని సీఎం వ్యాఖ్యానించారు.

**అన్నిచోట్లా కాంగ్రెస్ జెండా ఎగరాలి**



'రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలకు రూ.17,442 కోట్లు ఇస్తే.. అందులో పాత కరీంనగర్ జిల్లాలోని మున్సిపాలిటీలకు రూ.2,778 కోట్లు ఇచ్చాం. మరిన్ని పనులు సజావుగా జరగాలంటే మీ కౌన్సిలర్, కార్పొరేటర్ కాంగ్రెస్ వాళ్లే అయి ఉండాలి. అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి. 8 ఏండ్లు మేమే అధికారంలో ఉంటాం. గతంలో వేములవాడకు వెళితే పదవులు పోతాయన్న అపవాదును మేం అధిగమించాం. అక్కడే సభ పెట్టి రూ.150 కోట్ల పనులకు శ్రీకారం చుట్టాం. కొండగట్టు, ధర్మపురి ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు ప్రతి పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.5 వేల కోట్లు వెచ్చిస్తా. కరీంనగర్ ఔటర్ రింగు రోడ్డు, వరంగల్ ఔటర్ రింగు రోడ్డులకు మధ్యలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తాం.

**బండి, గుండులను మోదీ గుర్తుపట్టడు**

బీజేపీ తెలంగాణకు గాడిద గుడ్డు తప్ప ఏమీ ఇవ్వలేదు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఢిల్లీ నుంచి నిధులు తేవడం చేతకాదు. అసలు బండి, గుండులను మోదీ గుర్తే పట్టడు. కరీంనగర్ కార్పొరేషన్‌ను చేజిక్కించుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చేతులు కలిపేందుకు సిద్ధమయ్యాయి. కానీ ఢిల్లీ నుంచి మోదీ, అమిత్‌షాలు వచ్చినా ఆ పార్టీ ఒక్క మున్సిపాలిటీ కూడా గెలవకుండా కాంగ్రెస్ సత్తా చూపిస్తాం..'అని సీఎం అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, రాజ్‌ఠాకూర్, విజయరమణా రావు, కవ్వంపల్లి సత్యనారాయణ సభలో పాల్గొన్నారు.

# తెలంగాణ డీజీపీ నియామకంలో జాప్యం వద్దు



న్యూఢిల్లీ

తెలంగాణ డీజీపీ నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సుప్రీంకోర్టు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)ని ఆదేశించింది. హైకోర్టు విధించిన గడువుకు అదనంగా మరో నాలుగు వారాల సమయాన్ని ఇచ్చింది. తక్షణమే ఎంప్యానెల్‌మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనల ఆధారంగా అర్హులైన అధికారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. తెలంగాణ డీజీపీ ఎంపిక విషయమై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ యూపీఎస్సీ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీల ధర్మాసనం విచారించింది. యూపీఎస్సీ తరపు సీనియర్ న్యాయవాది నరేష్ కౌశిక్ వాదనలు వినిపిస్తూ.. 'తెలంగాణలో 2017లో మాజీ డీజీపీ అనురాగ్ శర్మ రిటైర్ అయ్యారు. అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ డీజీపీ కోసం ప్రతిపాదనలు పంపలేదు. సుదీర్ఘ కాలం తర్వాత 2025 ఏప్రిల్‌లో జాబితా పంపింది. ఇంత జాప్యం జరిగినందున, దీనిపై స్పష్టత కావాలి'అని చెప్పారు.

**మరి రాష్ట్రం పరిస్థితి ఏంటి?**

యూపీఎస్సీ వాదన విన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూటిగా స్పందించారు. 'తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ మీరు పిటిషన్ వేశారు సరే.. ఒకవేళ మీ వాదనను అంగీకరించి హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇస్తే, తెలంగాణ రాష్ట్రం పరిస్థితి ఏంటి? అక్కడ యాక్టివ్ డీజీపీ లేకుండా పోతారు కదా? పిటిషన్ వేసే ముందు ఈ పరిణామం గురించి యూపీఎస్సీ ఎందుకు ఆలోచించలేదు?'అని నిలదీశారు. రాష్ట్రం మూడు నెలల గడువు పాటించనప్పుడే.. యూపీఎస్సీ ఎందుకు కోర్టు ధిక్కరణ పిటిషన్ వేయలేదని ధర్మాసనం ప్రశ్నించింది.

అప్పుడు మౌనంగా ఉండి, ఇప్పుడు హైకోర్టు ఆదేశాలు ఇచ్చాక సాకులు చెప్పడం సరికాదని చెప్పింది. ప్రస్తుత పరిస్థితుల్లో నియామక ప్రక్రియను నిలిపివేస్తే అది పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వ జాప్యానికి సహకరించినట్లవుతుందని పేర్కొంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రెగ్యులర్ డీజీపీలను నియమించకుండా, యాక్టింగ్ (ఇన్‌చార్జి) డీజీపీలతో పాలన సాగిస్తున్న విధానంపై సీజేఐ అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వాల వలలో మీరు (యూపీఎస్సీ) పడకండి. అసలు రాష్ట్రాలకు పూర్తిస్థాయి డీజీపీలు ఉండటం ఇష్టం లేదు. తమకు నచ్చినట్లుగా వ్యవహరించే, తమకు అనుకూలంగా ఉండే యాక్టింగ్ లేదా తాత్కాలిక డీజీపీలే వారికి కావాలి. అందుకే ఈ జాప్యమంతా' అని సీజేఐ వ్యాఖ్యానించారు.

**యూపీఎస్సీకి కోర్టు ధిక్కరణ అస్త్రం**

ప్రకాశ్ సింగ్ కేసులో ఇచ్చిన మార్గదర్శకాలను రాష్ట్రాలు ఉల్లంఘిస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమకు నచ్చిన అధికారులను కొనసాగించేందుకు నియామకాల్లో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నాయని, దీనివల్ల అర్హత, మెరిట్ ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేసింది. డీజీపీ పదవీ విరమణకు ముందే రాష్ట్రాలు ప్రతిపాదనలు పంపాలని, ఒకవేళ రాష్ట్రాలు సకాలంలో స్పందించకపోయినా, జాప్యం చేసినా.. ఇకపై యూపీఎస్సీ నేరుగా సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయొచ్చని స్పష్టం చేసింది. రాజకీయ ప్రాధాన్యతలతో కాకుండా.. అధికారుల సర్వీస్ రికార్డు, సీనియారిటీ, మెరిట్ ఆధారంగానే డీజీపీ ఎంపిక జరగాలని తేల్చిచెప్పింది.

# గ్రూప్1 పారదర్శకమే..




హైదరాబాద్

గ్రూప్1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు భారీ ఊరటనిస్తూ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) సక్రమంగానే పరీక్షలు నిర్వహించిందని చెబుతూ.. మెయిన్స్ జవాబు పత్రాలను మళ్లీ దిద్దాల్సిందేనని సింగిల్ జడ్జి సెప్టెంబర్ 9న ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. పరీక్ష పారదర్శకంగానే జరిగిందని తేల్చిచెప్పింది. గ్రూప్1 పరీక్షల నిర్వహణ, అభ్యర్థుల ఎంపికలో అవకత వకలు జరిగినట్లుగా ఎలాంటి ఆధారాలు లభించలేదని స్పష్టం చేసింది. నిరూపితమైన వ్యవస్థాగత అక్రమాలు, చట్టఉల్లంఘన లేనప్పుడు మోడరేషన్‌తో తిరిగి మూల్యాంకనం చేయాలనే లేదా మెయిన్స్ మళ్లీ నిర్వహించాలనే ఉత్తర్వులు చెల్లవని చెప్పింది.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ వంటి రాజ్యాంగబద్ధ సంస్థ నిర్వహించిన పరీక్ష పవిత్రతను ఊహా గానాలు, నిరాధారమైన ఆరోపణల ఆధారంగా అనుమానించలేమని స్పష్టం చేసింది. మూల్యాంకన పద్ధతిని విస్తృత ప్రజాప్రయోజనం కోసం ఏకరీతిలో వర్తింపజేసిన సందర్భంలో, ఏ అభ్యర్థిపైనా పక్షపాతం ఉండదని పేర్కొంది.

కమిషన్‌తోపాటు ఎంపికైన అభ్యర్థులు దాఖలు చేసిన అప్పీళ్లను అనుమతించింది. సాంకేతిక నైపుణ్యం, అనుభవమున్న వారు రూపొందించిన అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ విద్యా విషయాలకు సంబంధించి తన సొంత అభిప్రాయాలను ప్రత్యామ్నాయం చేయడానికి కోర్టులు అయిష్టంగానైనా దూరంగా ఉండాలని అభిప్రాయపడింది. డివిజన్ బెంచ్ గురువారం అంశాల వారీగా తుది తీర్పు వెలువరించింది.

గత అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించిన గ్రూప్1 మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని, దీనిపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ సిద్దిపేట్ శివనగర్‌కు చెందిన కె.పర్శరాములుతోపాటు మరికొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. మార్చి 10న వెలువరించిన తుది మార్కుల జాబితా, మార్చి 30న ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను రద్దు చేశారు. గ్రూప్1 మెయిన్స్ అన్ని సమాధాన పత్రాలను తిరిగి మూల్యాంకనం చేసి ఫలితాలను ప్రకటించాలని కమిషన్‌ను ఆదేశించారు. ఇది సాధ్యంకాని పక్షంలో మెయిన్స్ రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని చెప్పారు. దీన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీళ్లు దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టి డిసెంబర్ 30న తీర్పు రిజర్వు చేసింది.

## కాంగ్రెస్, భారాసలది మూటల ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

చేయడం లేదా? మీకు చేతగాదని చెబితే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో కరీంనగర్‌కు రూ.1400 కోట్లు ఇచ్చానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పడం ఈ శతాబ్దపు జోక్. నేను కరీంనగర్ అభివృద్ధికి రూ.1,500 కోట్లు తెచ్చా. పూర్తి వివరాలతో కూడిన బుక్‌ను సీఎంకు పంపిస్తా. అందులో వివరాలు తప్పైతే కేసు పెట్టుకోవచ్చు. కరీంనగర్, వరంగల్ పట్టణాలను జంట నగరాలుగా మార్చి డంపింగ్ యార్డ్‌ను తరలిస్తామని సీఎం చెప్పడం మరో జోక్. 70 కి.మీ దూరంలో ఉన్న వీటిని జంట నగరాలుగా ఎలా కలుపుతారో చెప్పాలి. డంపింగ్ యార్డ్ తరలింపు కోసం కేంద్రం నుంచి రూ.50 కోట్లు మంజూరు చేయించడంతోపాటు చెత్త బయోమైనింగ్ కోసం రూ.18 కోట్లు విడుదల చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపించకుండా అడ్డుకుంటోంది. గురువారం కరీంనగర్ జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి వచ్చారు. ఆయన వచ్చి వెళ్లిన రెండ్రోజులకు ఆయన అన్న అసదుద్దీన్ ఒవైసీ వస్తారు. వీరిద్దరు మాట్లాడుకునే కరీంనగర్‌కు వస్తారు. మేము అభివృద్ధి పేరుతో ఎన్నికల్లోకి వస్తున్నాం. వాళ్లు మాత్రం మతం పేరుతో రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలనుకుంటున్నారు" అని ఆరోపించారు.

**పార్టీ మారబోమని భాజపా అభ్యర్థుల ప్రమాణం**

ఎన్నికల్లో గెలిచినా, ఓడినా పార్టీ వెన్నంటే ఉంటామని.. ఎట్టిపరిస్థితుల్లో పార్టీ మారబోమని, అవినీతికి పాల్పడబోమని.. హుజూరాబాద్, జమ్మికుంట, కరీంనగర్ పట్టణ సంస్థల ఎన్నికల బరిలో నిలిచిన భాజపా అభ్యర్థులతో సంజయ్ ప్రమాణం చేయించారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మరోసారి మోసపోయినట్లే..



-మొదటిపేజీ తరువాయి

చేతనైతే ప్రజలకు మంచి చేయాలి..ఇచ్చిన హామీలు అమలు చేయాలి. కానీ గత సీఎం కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏముంది? ప్రతి అంశంలో అడ్డగోలుగా మాట్లాడడం, అబద్ధాలు ఆడటం తప్పించి, ఈ రెండేళ్లలో ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. కేసీఆర్ ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలను తీసివేయాలని ఈ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఓటేయాలి. గత పదేళ్లపాటు ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఇచ్చిన పార్టీకి, రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయి'అని కేటీఆర్ చెప్పారు.

**ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా?**

కాంగ్రెస్ పార్టీ కల్యాణలక్ష్మీ కింద రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చింది. ఒక్కరికైనా రేవంత్‌రెడ్డి తులం బంగారం ఇచ్చారా? (బంగారం కొనలేదని, నా భార్య నన్ను తిడుతోందంటూ కేటీఆర్ నవ్వులు పూయించారు) నేతన్నల బతుకులను బజారున పడేశారు. బతుకమ్మ చీరలతో ఉపాధి పొందిన కార్మికులు ఇప్పుడు దిక్కులు చూస్తున్నారు. 12 ఏళ్లలో ఏమీ చేయలేని బీజేపీ నేతలు గుడిముందు బిచ్చగాళ్లలాగా.. దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుక్కుంటున్నారు'అని కేటీఆర్ అన్నారు. ప్రచారంలో భాగంగా సిరిసిల్లలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు.

**చిన్నారిని బుజ్జగిస్తూ, ఆడిస్తూ..**

సిరిసిల్లలో ఒకటో వార్డు జ్యోతినగర్‌లో నిర్వహించిన భేటీలో ఓ మహిళ వద్ద ఉన్న చిన్నారిని కేటీఆర్ తీసుకుని బుజ్జగించి, ఆడించారు

## ఆధార్ లేకుంటే ఆస్పత్రికి తరలించరా?



హైదరాబాద్

అత్యవసర వైద్య సాయం అవసరమైన వ్యక్తిని సమీప ఆసుపత్రికి తరలించడానికి ఆధార్ కార్డు తప్పనిసరా అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. రెండు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయా లని ప్రతివాదులను ఆదేశించింది. తదుపరి విచా రణ 3 వారాలకు వాయిదా వేసింది. రాష్ట్రంలో అత్యవసర వైద్య సేవల్లోనూ తీవ్రమైన లోపాలు ఉన్నాయంటూ హైదరాబాద్‌కు చెందిన కె.రాజు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఆధార్ కార్డు లేకపోవడంతో 108 సిబ్బంది సేవలకు నిరాకరించిన ఘటనను ప్రస్తావించారు. స్థిరమైన చిరునామా లేకుండా సంచార జీవనం కొనసాగించే బుడగజంగం కమ్యూనిటీకి చెందిన వారికి తగినంత ఆశ్ర యం, మనుగడ కోసం భూమి, జీవనోపాధి అవకాశాలు, సామాజిక భద్రతా పెన్షన్లు వంటి సాయాన్ని అందించడంలో జిల్లా అధికారులు విఫలమవడం చట్టవిరుద్ధమన్నారు. ఈ పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.

**చట్టంలో అలా ఉందా?**

పిటిషనర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. '2024, డిసెంబర్‌లో బుడగ జంగం వర్గానికి చెందిన ఓ బాలిక ప్రమాదానికి గురైంది. ఆధార్ కార్డు లేనందున 108 అంబులెన్స్‌లో తరలించేందుకు సిబ్బంది నిరాకరించారు. ఎలాంటి పత్రాలతో సంబంధం లేకుండా అందరికీ సకా లంలో అత్యవసర వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించాలి' అని కోరారు.

ఈ సందర్భంగా ప్రమా దానికి గురైన వ్యక్తిని అంబులెన్స్‌లో తరలించడానికి ఆధార్ కార్డు తప్పనిసరా అని ధర్మా సనం ప్రశ్నించింది. 'రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి లేదా ఏదైనా వైద్య అత్యవసర పరిస్థితిని ఎదుర్కొంటున్న వ్యక్తి వద్ద ఆధార్ కార్డు లేకపో తే, అత్యవసర సేవ ప్రయోజనం లభించదా? ఆధార్ చూపించే వరకు ఆ వ్యక్తిని సమీప ఆసుపత్రికి తరలించరా? చట్టంలో అలా ఉందా?' అని అడిగింది. ఆధార్ కార్డు లేకపో యి నా రోగులకు చికిత్స అందిస్తున్నా మని ఏజీపీ బదులిచ్చారు. సమస్య చికిత్స గురించి కాదని, అత్యవసర పరిస్థితుల్లోని వ్యక్తులను వారి పత్రాలపై పట్టుబట్టకుండా సమీప ఆసుప త్రికి తరలించడంపై అని ధర్మాసనం పేర్కొంది. .

